Nava Telangana

Dt 30/12/17.

## ఎన్నో అవాంతరాలను ఎదుర్కున్నాం

- జూన్ 1 నాటికి మిగతా మార్గాల్లో మెట్రోరైలు
- నెలరోజుల్లో 32.25 లక్షల మంది ప్రయాణం
- మార్చి నాటికి తొలగనున్న ఆంక్షలు
- 11 స్టేషన్ల వద్ద పార్కింగ్ సదుపాయం



# ఎన్నో అవాంతరాలను ఎదుర్కొన్నాం

- జూన్ 1 నాటికి మిగతా మార్గాల్లో మెట్రోరైలు
- నెలరోజుల్లో 32.25 లక్షల మంది ప్రయాణం
- మార్చి నాటికి తొలగనున్న ఆంక్షలు

నవతెలంగాణ – సిటీబ్యూరో

రాష్ట్రం వస్తే ఎల్‌అండ్‌టీ వెళ్లిపోతుందని అనేక అఖాండాలు, ఊహోహలను సృష్టించారని, ఎన్నో అవాంతరాలను ఎదుర్కొన్నామని మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్.రెడ్డి తెలిపారు. హైదరాబాదీల సహకారం లేకుండా మెట్రో పూర్తయ్యేది కాదని, ప్రపంచంలో ఎవరూ చేయలేని పని మనం చేశామని అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బేగంపేటలో గల మెట్రో భవన్‌లో ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడారు. వచ్చే ఏడాదిలోగా మిగతా కారిడార్లను పూర్తిచేస్తామని, జూన్ 1 నాటికి ఎల్బీనగర్–అమీర్‌పేట, అమీర్‌పేట– హైటెక్‌సిటీ మార్గం పూర్తవుతుందని తెలిపారు. నెలరోజుల క్రితం మెట్రో రైలు అందుబాటులోకి రాగా ఇప్పటివరకు 32.25 లక్షల మంది ప్రయాణించారని చెప్పారు. ప్రతీరోజు లక్ష మందికి పైగా ప్రయాణించే సామర్థ్యాలున్నాయని తెలిపారు. మెట్రో రైలులో ప్రయాణానికి ప్రజలు అలవాటుపడాలన్నారు. 24 మెట్రోస్టేషన్లకు 11 స్టేషన్ల దగ్గర పార్కింగ్ సదుపాయం కల్పించామని, త్వరలోనే కంప్యూటరైజ్డ్ స్మార్ట్ పార్కింగ్ సిస్టమ్ తీసుకురాబోతున్నామని తెలిపారు. మెట్రోస్టేషన్లకు సమీపంలో చాలా ప్రాంతాల్లో రోడ్లు ఆక్రమణకు గురవ్వగా వాటన్నింటినీ తొలగించి పాదచారులకు అనువుగా ఫుట్‌పాత్‌లను ఏర్పాటు చేస్తున్నామని, రోడ్ నంబర్ 36లో కబ్జాలను తొలగించి పది కిలో మీటర్ల వరకు ఫుట్‌పాత్‌లను మెరుగుపరిచామని తెలిపారు. జనవరి 15 వరకు అన్నీ మెట్రోస్టేషన్ల దగ్గర ఫుట్‌పాత్ పనులు పూర్తవుతాయని అన్నారు. స్టేషన్ల దగ్గర స్ట్రీట్ పార్కింగ్‌లో భాగంగా వాహనాలు నిలిపేందుకు కలర్ కోడింగ్ విధానం సరికొత్తగా తీసుకొస్తున్నామన్నారు. అదేవిధంగా మెట్రో సమీపంలోనే బస్టాప్‌లు ఏర్పాటు చేసేందుకు అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. మెట్రోస్టేషన్ల నుంచి 57 ఆర్టీసీ బస్సులు నడుస్తుండగా, కూకట్‌పల్లి, అమీర్‌పేట స్టేషన్ల నుంచి ఓలా ఫీడర్ బస్సులను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఇప్పటివరకు 1.50 లక్షల మెట్రో స్మార్ట్ కార్డులు అమ్ముడయ్యాయని, అన్నీ స్టేషన్ల దగ్గర టాయిలెట్ల ఏర్పాటుకు టెండర్ల ప్రక్రియను వారంరోజుల్లో పూర్తిచేస్తామన్నారు. మెట్రో రైలు ప్రయాణం కోసం త్వరలోనే నెలవారీ పాస్‌లను తీసుకొస్తామన్నారు. మార్చి నాటికి రైల్వే సేఫ్టీ అధికారులు విధించిన ఆంక్షలు తొలుగుతాయని, రైళ్లను అదనంగా నడపడంతోపాటు వేగం పెరుగుతుందని చెప్పారు. డస్ట్ బిన్లలో బాంబులు పెట్టే అవకాశమున్నందున చెత్త వేసేందుకు శాశ్వత పరిష్కారం కోసం అధ్యయనం చేస్తున్నామని తెలిపారు.